జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం | 16 | జనవరి | 2025 ◆ పేజీలు : 6

# ఘనంగా మకర సంక్రాంతి వేడుకలు

ఇళ్ళ ముందర రంగురంగుల రంగవల్లులు

ఇళ్లలో బంధువుల సందడి

గాలి పాట ఎగురవేయడం

చిన్నారుల ఆటలు



6లో...




## కాంగ్రెస్‌లో బల్మూరి వర్సెస్ ప్రణవ్...

# ఫ్లెక్సీల రగడ

బల్మూరి ఫ్లెక్సీలు తొలగించిన వొడితల అభిమానులు

వొడితల పేరు మీదే కోట్ల రూపాయల నిధుల మంజూరు..

భవిష్యత్ లో నియోజకవర్గ పగ్గాలు ఎవరికి..?

అందళనలో కాంగ్రెస్ కార్యకర్తలు...

**జమ్మికుంట, జనవరి 15, ప్రజాజ్యోతి :**

హుజురాబాద్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ లో వర్గ పోరు రోజు రోజు రక్తి కట్టిస్తోంది..సంక్రాంతి పండుగ ముందు రోజు రాత్రికి రాత్రే నియోజకవర్గంలో గ్రామ గ్రామన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫ్లెక్సీ లు రాష్ట్ర మంత్రుల ఫొటోలతో వెలిశాయి.. అయితే ఆ ఫ్లెక్సీ లలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఫోటో లేకపోవడం తో కార్యకర్తలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.. దీనితో కొన్ని గ్రామాల్లో మా నాయకుడు వొడితల ప్రణవ్ ఫోటో లేకుండా ఫ్లెక్సీలు ఏంటని కార్యకర్తలు ఫ్లెక్సీలను తొలగించి పక్కన పడేశారు.. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ 2021 ఉప ఎన్నికల్లో పోటీ చేయగా.. 2023 సాధారణ ఎన్నికల్లో వొడితల ప్రణవ్ పోటీ చేసారు. అయితే వొడితల ప్రణవ్ కి హోరాహోరీ పోటీలో 53వేల ఓట్లు సాధిస్తే... 2021 ఉప ఎన్నికల్లో 2 వేల ఓట్లు కూడా రాలేదని, డిపాజిట్ కూడా గాల్లతు అయిందని అతను ఇక్కడ ఎలా ఫ్లెక్సీ లు ఏర్పాటు చేస్తాడని ప్రణవ్ వర్గం ప్రశ్నిస్తున్నారు.... అసలు ఫ్లెక్సీ ల వెనుక ఎవరుండి కథ నడిపించారు ఒకే రోజు నియోజకవర్గంలో ఫ్లెక్సీ లు ఎలా ఏర్పడ్డాయి అనేది ప్రశ్న.. గ్రామ గ్రామాన ఉన్న కాంగ్రెస్ కార్యకర్తల ఫోటోలు లేకుండా కేవలం గ్రామం పేరుతో

మిగతా 2లో...



## కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయాభివృద్ధికి సహకరించండి...

రామగిరి కోట ను టూరిజం హబ్ గా మార్చండి..

కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ కు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి

**రామగిరి, జనవరి 15 (ప్రజాజ్యోతి ):**

'కాళేశ్వరం – మంథని – రామగిరి 'ని ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటక సర్క్యూట్ గా గుర్తించి... అభివృద్ధి చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు బుధవారం ఆయనను కలిసి మంథని నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం, రామగిరి కోటను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపాలని

మిగతా 2లో...

పల్లెలను అభివృద్ధి బాటలో తీసుకొస్తాం

రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలకు శ్రీకారం

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి తీరుతాం

**సుల్తానాబాద్ జనవరి 15 (ప్రజా జ్యోతి )**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చి తీరుతాం పల్లెలను అభివృద్ధి బాటలో తీసుకొస్తాం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించే తల పెట్టిన సిసి రోడ్డు ప్రనులను బుధవారం ఎమ్మెల్యే అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ఎంతమంది అర్హులు ఉంటే అన్ని కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులను అందిస్తామన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పేదలు, మధ్య తరగతి కుటుంబాలకు ఒక్క తెల్ల రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ఈనెల 26 నుండి రైతు కూలీలకు నెలకు రూ.1 వేయి చొప్పున సంవత్సరానికి 12 వేలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే రైతు భరోసా ఎకరానికి రూ. 12 వేలకు పెంచడం జరిగింది అన్నారు. త్వరలోనే గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం

మిగతా 2లో...



## రోడ్డునే పార్కింగ్కు అడ్డాగా మార్చేసిన ప్రైవేట్ ఆర్టీసీ బస్సులు



**జగిత్యాల టౌన్ జనవరి 15 (ప్రజాజ్యోతి).**

జగిత్యాల పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం ముందు భాగంలో అలాగేకరీంనగర్ రోడ్డుమార్గంలో రాత్రి వేళ యందు ప్రైవేటు ఆర్టీసీ బస్సులను నిలుపుదల చేస్తున్నారు. పార్కింగ్ ప్లేస్ కాకున్నా కానీ తమ ఇష్టారాజ్యంగా బస్సులను ఎక్కడపడితే అక్కడ నిలుపుదల చేయడం మూలంగా రాత్రి వేళల యందు వాహన చోదకులకు,రోడ్డు మీద నడిచి వెళ్లే వారికి ఇబ్బందులు గురి అవుతున్నారు, అలాగే మాత శిశు సంరక్షణ కేంద్రం ముందు భాగంలో వాహనాలను ఉదయం పూట రాత్రి వేళల యందు నిలుపుదల చేసి ఉండడం మూలంగా రాత్రివేళలలో వచ్చే అంబులెన్స్లకు ఇబ్బందికరంగా మారుతుందని జిల్లా ప్రజలు వాపోతున్నారు, ప్రజల ఇక్కట్లకు స్పందించి రోడ్లపై వాహనాలను నిలుపుదల చేయకుండా చూడాలని తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## ఆదమరిస్తే అంతే



**జగిత్యాల టౌన్,జనవరి 15, ప్రజా జ్యోతి .**

జగిత్యాల పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనిలో మాత శిశు సంరక్షణ కేంద్రం వద్ద రోడ్డుపైగల కూడలి వద్ద కెనాల్ పైప్ లైన్ మూసివేసినా కానీ వాటిపై స్లాబు వెయ్యకుండా అలానే వదిలేశారు. ఇంకా అక్కడ ఎలాంటి హెచ్చరిక బోర్డు కూడా పెట్టలేదు. వాహన చోదకులకు రాత్రి వేళల యందు వీధిదీపాలు లేకుండా ఉండడం వల్ల చీకటిగా ఉండి తీవ్ర ఇబ్బంది కరంగా ఉంటున్నది అని కాలనీ వాసులు వాపోతున్నారు అలాగే ఇది చదును చేసి ఉండడం చేసి ఉండడం వల్ల ప్రైవేట్ ఆర్టీసీ బస్సులు పార్కింగ్కు అడ్డాగా మార్చేశారు, ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు మరియు వారితో వచ్చే చిన్న పిల్లలకు రాత్రివేళ యందు బయటకు వస్తే ఆ నాళాలు పడే అవకాశాలు చాలా ఉన్నాయి అని హాస్పిటల్ కి వచ్చేవారు అలాగే కాలనీవాసులు వాపోతున్నారు.దీనిపై అధికారులు స్పందించి వాటిని సరిగా చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.







# కాంగ్రెస్ లో బల్మూరి వర్సెస్ ప్రణవ్ ఫ్లెక్సీల రగడ

(మొదటి పేజీ తరువాయి...)

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తో పాటు రాష్ట్ర మంత్రుల ఫోటోలు పెట్టి ఫ్లెక్సీలు కట్టడం వెనుక అంతర్యం ఏంటని కార్యకర్తల్లో ఆందోళన మొదలైంది.. భవిష్యత్తులో బల్మూరి వెంకట్ కి నియోజకవర్గం పగ్గాలు అప్పజెప్తారా లేదా ప్రణవ్ నే కొనసాగిస్తారా అనే సందేహం మొదలైంది.. అధిష్టానం నుండి ఎలాంటి ఆమోదం లేకుండానే నియోజకవర్గంలో బల్మూరి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాడా అనే సందేహం ఏర్పడుతుంది.. అలా అయితే వొడితల ప్రణవ్ పేరు మీద నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు ఎలా మంజూరు చేస్తున్నారని మరో ప్రశ్న తలెత్తుతుంది.. వొడితల ప్రణవ్ కి ప్రాముఖ్యత ఇవ్వడానికే కోట్ల రూపాయల బడ్జెట్ అతని పేరు మీద జీవో జారీ చేసి నిధులు అందుస్తుంటే పార్టీలో ఇలాంటి దూకుడు కార్యక్రమాలు ఏంటని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు....




**నియోజకవర్గంలో వొడితల ప్రణవ్ ని కాదని ఏ పని చేయను : ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్**

హుజురాబాద్ నియోజకవర్గం లో అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు పార్టీలో రెండు వర్గాలుగా కార్యకర్తలు కొనసాగుతూనే ఉన్నారు.. 2023లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వొడితల ప్రణవ్ ని ప్రకటించినప్పటికీ బల్మూరి అభిమానులు తమని ప్రణవ్ తమని పట్టించు కోవడం లేదని కొంత దూరం దూరం ఉంటూ వస్తున్న కార్యకర్తలు.. అయినప్పటికీ ఎమ్మెల్సీగా బల్మూరి వెంకట్ ఎన్నిక కాబడిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గం లో పర్యటిస్తున్న క్రమంలో వొడితల ప్రణవ్ నియోజకవర్గ ఇంచార్జ్ తను నేను వేరుకాదని తను ఏది చెప్తే దానినే తను భవిష్యత్తులో అమలు చేస్తానని ఎవరు నేరుగా తన వద్దకు రాకూడదని ఎమ్మెల్సీ వెంకట్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.. ఈ క్రమంలో కొంతమంది కార్యకర్తలు నేరుగా హైదరాబాదులోని తన నివాసంకు వెళ్లినప్పటికీ ఏ పని ఉన్న ప్రణవ్ వద్దకు వెళ్లాలని నేరుగా తమ వద్దకు వచ్చి ఇరువురి మధ్య విభేదాలు సృష్టించద్దని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. కాగా సంక్రాంతి పండుగ సందర్భంగా వెలసిన ఫ్లెక్సీల వెనకాల ఎవరు ఉండవచ్చు అనేటువంటి అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. బల్మూరి వెంకట్ ప్రభుత్వ సూచనల మేరకు నియోజకవర్గంలో దూకుడుగా వ్యవహరిస్తున్నారా లేదా కార్యకర్తల అభిమానంతో నియోజకవర్గంలో గ్రామ గ్రామాన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారో అనే సందిగ్ధం కొనసాగుతుంది..

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి తీరుతాం

(మొదటి పేజీ తరువాయి...)

జరుగుతుందని వివరించారు. అర్హులైన అందరికీ దశలవారీగా ఇండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. తాను ఎన్నికల్లో హామీ ఇవ్వనప్పటికీ గర్రెపల్లి గ్రామం కేంద్రంగా కొత్త మండలాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలతో నిత్యం ప్రజల కోసం కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఎమ్మెల్యే మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తోందని అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహారమే దీనికి అద్దం పడుతుందని చెప్పారు. ప్రభుత్వం పై నిత్యం ఏదో ఒక అంశం ను తీసుకొని బురద జల్లుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ముందు పెట్టి బీఆర్ఎస్ అగ్ర నాయకులు పలు కార్యక్రమాల్లో కావాలని రాద్ధాంతం సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. కరీంనగర్ లో ఇటీవల జరిగిన సంఘటన లో



హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరు ను చూసి ప్రజలు ఆయన పట్ల, టిఆర్ఎస్ పట్ల అసహ్యం వ్యక్తం చేస్తున్నారని విజయ రమణా రావు అన్నారు. కౌశిక్ రెడ్డి చెబుతున్నట్టు అసలు ప్రజా సమస్యలు ఆయన ప్రస్తావించలేదని, కేవలం రాజకీయ అంశాలు, వ్యక్తిగత దూషణలు చేశారని ఇందుకు తానే ప్రత్యక్ష సాక్షి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బండారి రమేష్, నామని రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ పెద్దలు, మాజీ వార్డ్ మెంబర్ లు, ముదిరాజ్ సంఘాల నాయకులు, ఎంపీడీవో, పంచాయతీ రాజ్ ఏఈ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయాభివృద్ధికి సహకరించండి...

(మొదటి పేజీ తరువాయి...)



వినతి పత్రం అందజేశారు. 'దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో గోదావరి నది ఒడ్డున వెలిసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయానికి వేయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. దేశంలో ఎక్కడా కనిపించని విధంగా గర్భ గుడిలో రెండు శివలింగాలు పూజలందుకుంటున్నాయి. ఒకటి ముక్తేశ్వరునిది (శివుడు), మరొకటి కాళేశ్వరునిది (యముడు). ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. ఈ ఏడాది మేలో సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. 30లక్షల నుంచి 40లక్షల మంది ఇక్కడ పవిత్ర స్నానాలను ఆచరించేందుకు వస్తారని అంచనా వేస్తున్నాం. ఇక్కడే 2027లోనూ గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. అప్పుడు కోటి మందికి పైగా వచ్చే అవకాశముంది. సోమ్‌నాథ్, కేదార్ నాథ్, మహాకాళేశ్వర్, అయోధ్య, కాశీల మాదిరిగా ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ ఆలయాన్ని కూడా ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక, ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయోచ్చు. ఇప్పటికే ఇందుకు సంబంధించి సమగ్ర ప్రణాళికను రూపొందించాం. దీని అమలుకు కేంద్రం సహకరించాలి. భక్తుల సౌకర్యార్థం పుష్కరాలు మొదలయ్యే నాటికి ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చొరవ చూపాలి' అని విజ్ఞప్తి చేశారు. 'రామగిరి కోటకు సుమారు 1200ఏళ్ల చరిత్ర ఉంది. రామాయణంలోనూ దీని గురించిన ప్రస్తావన ఉంది . రాముడి ఆలయాలు, జలపాతాలు, ఎన్నో ఔషధ మొక్కలు ఇక్కడున్నాయి. ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రానికి కావాల్సిన అన్ని ఆకర్షణలు ఇక్కడున్నాయి. ఈ కోటను సందర్శించేందుకు ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు వస్తున్నారు. స్వదేశీ దర్శన్ 2.0 లేదా ఇతర పథకాల కింద ఈ కోటను మెగా టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి' అని కోరారు.

# ఝూన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

## మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహంతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

## పాలకుర్తి ఎమ్మెల్యే : యశస్విని రెడ్డి




**కొడకండ్ల / జనగామ జనవరి 15 (ప్రజాజ్యోతి ):** కొడకండ్ల మండల కేంద్రంలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలను బుధవారం కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని వివిధ గ్రామాల నుండి పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు ఎమ్మెల్యే యశస్విని రాజరామ్మోహన్ రెడ్డి దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంప్రదాయ ఆచారాలను, కళాత్మక నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సాంస్కృతిక విలువలు సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడం సమాజంలో సానుకూలతను పెంచుతుందని, ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. కళారూపాల సంరక్షణ ముత్యాల ముగ్గుల వంటి భారతీయ సాంప్రదాయ కళల ప్రాధాన్యతను గుర్తించి, భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. సమాజ సేవలో భాగస్వామ్యం హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఈ ప్రయత్నం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని, సామాజిక సేవలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వైభవంగా సంక్రాంతి బొమ్మల కొలువు.



**సుల్తానాబాద్ జనవరి 15 (ప్రజా జ్యోతి )** సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని బొమ్మల కొలువును నిర్వహించి చిన్నారులకు ఆశీర్వచనాలు పెద్దలకు సౌభాగ్య వాయిదాలు అందజేశారు. మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ సాధవేని సుజాత మాజీ కౌన్సిలర్ సాధవేని శ్రీనివాస్ దంపతులు, సాధవేనీ వినయ్ నిశాంక దంపతులు నిర్వహించిన ఈ బొమ్మల కొలుపు పెద్ద ఎత్తున చిన్నారులు పెద్దలు పాల్గొని మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరించారు. చిన్నారులంతా కలిసి భోగి రోజున బొమ్మల కొలువును ఏర్పాటు చేసి ఆవేదికపై పలు దేవత దేవి విగ్రహాలు బొమ్మలతో పాటు ఇతర అలంకరణ వస్తువులను కూడా ఏర్పాటు చేశారు అందంగా అలంకరించారు ప్రత్యేక పూజలు నిర్వహించారు భోగి సంక్రాంతి కనుమ మూడు రోజులపాటు ఈ బొమ్మల కొలువును అంగరంగ వైభవంగా నిర్వహించి గోదాదేవి భజనలు శ్రీరంగం పాటలు పాడి భక్తి ఆధ్యాత్మిక వాతావరణాన్ని భావాన్ని నెలకొల్పారు ఈ బొమ్మల కొలువులు తిలకిచ్చిన వారందరికీ చిన్న చిన్న బహుమతులతో పాటు పసుపు కుంకుమలతో ముత్తయిదువ వస్తువులను మహిళలకు కానుకలుగా అందించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసాల తేజస్విని నరేష్ హరీష్ మహేష్ సాధుల సుగుణాకర్ సునీత దంపతులు శివ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు అభి గౌడ్ జన్మదిన కార్యక్రమం



**కొడకండ్ల / జనగామ, జనవరి 15 (ప్రజాజ్యోతి ):** ఎన్ఎస్ యుఐ జనగామ జిల్లా అధ్యక్షుడు చెలువేరు అభి గౌడ్ జన్మదినం సందర్భంగా మంగళవారం ఎన్ఎస్ యుఐ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు దేశగాని హరగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో కొడకండ్ల మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరగోపాల్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులకు, యువతకు ఏ సమస్యన్న అన్న అంటే నేనున్నానంటూ వారి సమస్య పరిష్కరించడమే పనిగా పనిచేస్తున్న వారు మాలాంటి యువతకు, విద్యార్థులకు ఎంతో ఆదర్శనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ కొడకండ్ల మండల అధ్యక్షులు కోల నరేష్, ప్రధాన కార్యదర్శి చేరుకు అరవింద్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ మోర్తాల శ్రీకాంత్, ఎన్ఎస్ యుఐ నాయకులు యాకేష్ నాయక్, అనిల్, ఆదర్శ్ , మనితేజ్, లోకేశ్, సతీష్, మని, అజయ్, రాహుల్, సంతోష్, సాయి, నిరంజన్, విట్టు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్రీకాంత్ వైద్య సేవలు మరువలేనివి...

## ఘనంగా జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జనవరి 15, (ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి లాప్రోస్కోపీ సర్జన్, జమ్మికుంట ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ పారుపేల్లి శ్రీకాంత్ రెడ్డి సేవలు పేద ప్రజలు ఎన్నటికి మరువలేనివని తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్వి అర్జున్ పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎస్ఆర్ ఆస్పత్రిలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక కట్ చేసి కేకు తినిపించి, ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మారుమూల గ్రామం నుంచి పేద కుటుంబం నుండి వైద్యుడిగా ఎదిగి, ఎంతోమందికి నిస్వార్థంగా సేవలందిస్తూ.. పేద ప్రజల ప్రాణాలు రక్షిస్తున్న గొప్ప వైద్యుడు అన్నారు. ఎంతోమందికి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని తక్షణమే స్పందించి సరైన సమయంలో సరైన వైద్యం అందించి ప్రాణాలు రక్షించిన పేదల వైద్యుడు శ్రీకాంత్ రెడ్డి అని కొనియాడారు. అలాంటి వైద్యుడు శ్రీకాంత్ రెడ్డి నిండా నూరేళ్లు జీవించి పేద ప్రజలకు మరెన్నో సేవలందించాలని ఆకాంక్షించారు.

# నవ బంజారా యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహణ

## మొదటి బహుమతి గెలుచుకున్న కొడకండ్ల టీమ్



**కొడకండ్ల / జనగామ, జనవరి 15 (ప్రజాజ్యోతి ):** మండలంలోని హక్య తండ గ్రామానికి చెందిన నవ బంజారా యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా 13, 14వ తేదీలలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి 10016 రూపాయలు షీల్డ్ ను కొడకండ్ల టీం గెలుచుకోగా, రెండవ బహుమతి 8016 రూపాయల నగదు షీల్డ్ హుస్సేన్ తండా టీం, మూడవ బహుమతి 5016 రూపాయల నగదు షీల్డ్ ను కర్కాల టీం, నాలుగవ బహుమతి 2016 రూపాయల నగదు షీల్డ్ ను హక్యతండకు చెందిన టీంలు గెలుచుకున్నాయి. క్రీడలు ముగిసిన అనంతరం మంగళవారం కమిటీ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి పాటుపడతాయని, పట్టుదలను, ఆత్మస్థైర్యాన్ని, పోటీ తత్వాన్ని ఏకాగ్రతను, పెంచుతాయని, సోదర భావంతో మెలగటానికి సహకరిస్తాయని తెలిపారు. బహుమతుల ప్రధానానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భూక్య చంద్రు, భూక్య యాకు, భూక్య మాణిక్, గుగులోతు కృష్ణ, గుబులోతు రవీందర్, మాజీ సర్పంచ్ రాగ్యానాయక్ పాల్గొన్నారు. క్రీడాకారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నిమిషాల వ్యవధిలో మహిళ ఆచూకీ



**చొప్పదండి, జనవరి 15 ( ప్రజా జ్యోతి ):** కుటుంబ కలహాల కారణంగా ఒక మహిళ ఇంటి నుంచి వెళ్లిపోగా కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో నిమిషాల వ్యవధిలోనే మహిళా ఆచూకీ కనుగొని అప్పగించిన సంఘటన చొప్పదండిలో పండుగ రోజు జరిగింది. చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి లాలమ్మ అనే 60 సంవత్సరాల మహిళ ఇంట్లో గొడవల కారణంగా ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. దీంతో లాలమ్మ అక్క కుమారుడు శ్రీనివాస్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై ఆదేశాల మేరకు మహిళను వెతకడానికి బృందాలుగా ఏర్పాటై సాంకేతికతేను ఉపయోగించి 20 నిమిషాలలో లాలమ్మ ఆచూకీ కనుగొని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆచూకీ కోసం తిరిగిన పోలీస్ కానిస్టేబుళ్లు రాజు నాయక్, ఖలీఫా, టెక్నికల్ టీం ప్రదీప్ లను ఎస్సై అభినందించారు.

# పట్టణ బిజెపి అధ్యక్షునికి సన్మానం



**చొప్పదండి, జనవరి 15( ప్రజాజ్యోతి ):** చొప్పదండి పట్టణ బిజెపి అధ్యక్షునిగా ఎన్నికైన చిల్ల శ్రవణ్ కుమార్ ను మంగళవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శాలువాతో సత్కరించారు. కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో చిల్ల శ్రవణ్ కుమార్ పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా మర్యాదపూర్వకంగా మంత్రిని కలిశారు. చొప్పదండిలో బీజేపీ పార్టీని బలోపేతం చేయడానికి కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో జిట్ట కుమార్, చల్ల అనూష్, అనుమండ్ల కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే పదవినీ వెంటనే రద్దు చేయాలి: గడ్డి శ్రీనివాస్



**జమ్మికుంట, జనవరి 15, ప్రజాజ్యోతి:** హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మాట పైన ఉండి అధిక నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి బడుగు బలహీన వర్గాలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉండి మీకు నేనున్నానని అండగా ఉంటాడని నమ్మి 80333 వేల ఓట్లు వేసి 16873 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే బడుగు బలహీనవర్గాల అభివృద్ధిని మరియు సభ మర్యాదలను గాలికి వదిలేసి ఇష్టానుసారంగా ఒక రౌడీగా వ్యవహరిస్తూ హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు తల దించుకునే విధంగా వ్యవహరిస్తూ తోటి ఎమ్మెల్యేలపై ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ రాజకీయ విలువలను దిగజారుస్తున్నాడని నియోజకవర్గ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు . ఇప్పటికైనా మా ఎమ్మెల్యే గారు మారి సభ మర్యాదలకు భంగం కలిగించకుండా ప్రవర్తించి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాడని కోరుతున్నామని లేని పక్షంలో వెంటనే ఎమ్మెల్యే పదవిని రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు గడ్డి శ్రీనివాస్ అన్నారు.

## తెల్ల రేషన్ కార్డుల కోసం అర్హుల పేర్లు నమోదు చేయాలి




**చొప్పదండి, జనవరి 15 ( ప్రజాజ్యోతి ):** 16 నుండి 20 వరకు జరగబోయే క్షేత్రస్థాయి సర్వేలో నూతన రేషన్ కార్డుల కోసం అర్హుల వివరాలు నిబంధనల ప్రకారం నమోదు చేయాలని తహసిల్దార్ నవీన్ కుమార్ సూచించారు. చొప్పదండి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై క్షేత్రస్థాయి సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రత్యేక అధికారి తిరుపతిరావు ,ఎంపీడీవో వేణుగోపాలరావు, ఏఓ వంశీకృష్ణ, ఏ ఈ ఓ లు, గ్రామ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులపై అవగాహన సమావేశం



**చొప్పదండి ,జనవరి 15 ( ప్రజాజ్యోతి ):** చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం వార్డు అధికారులకు నూతన రేషన్ కార్డుల పై అవగాహన, సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ ఇటీవల చేపట్టిన కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలన చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# సిరిసేడులో ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్





### వివిధ గ్రామాల నుండి పాల్గొన్న 23జట్లు
### విన్నర్ ప్రైజ్ మనీ 10 వేలు, రన్నర్ 5వేలు

**ఇల్లందకుంట, జనవరి 15, ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో అంబేద్కర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన టోర్నమెంట్ కు వరంగల్, ములుగు కరీంనగర్ జిల్లాల నుండి 23 జట్లు ఉత్సాహంగా హాజరయ్యారు.. టోర్నమెంట్ లో భాగంగా ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వాలిబాల్ పోటీలు నిర్వహించారు.. 23 జట్లలో ఫైనల్ మ్యాచ్ లో కరీంనగర్ జిల్లా కేశవపట్నం మండలంలోని పర్లపల్లి జట్టు తో ములుగు జిల్లాలోని బూరుగుపల్లి జట్టు తలపడగా రెండు జట్లు హోరాహోరీగా నువ్వా నేనా అంటూ గట్టి పోటీనే ఇస్తూ తలపడగా విన్నర్ గా పర్లపల్లి జట్టు గెలుపొందింది..గెలుపొందిన టీంకు జమ్మికుంటకు చెందిన జయ బోర్ వెల్స్ యజమాని, బుడిగజంగాల కులసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య 10,016 రూపాయలు నగదు ప్రైజ్ మనీని అందించారు.. రన్నర్ గా నిలిచిన బూరుగుపల్లి జట్టు కి సిరిసేడు కి చెందిన వంగ రామకృష్ణ 5016 రూపాయలు నగదు అందించారు.. ఫైనల్ మ్యాచ్ లో తలపడిన రెండు జట్లకి మెడల్స్, ట్రోఫి మెమొంటోనీ జమ్మికుంట స్రవంతి జూనియర్ కళాశాల యాజమాన్యం అందించారు.. టోర్నమెంట్ లో పాల్గొన్న 23 జట్ల క్రీడాకారులకు దాసరి శ్యామ్ సుందర్, గురుకుంట్ల సంజీవ్ సహకారంతో భోజన వసతి కూడా అందించినట్లు తెలిపారు...టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన గ్రామ ప్రజలకు, క్రీడ అభిమానులకు, క్రీడాకారులకు టోర్నమెంట్ నిర్వాహకులు రామంచ చింటూ, రామంచ అజయ్ లు ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కొండ విజయ్,రహమాన్,కొక్కుల దేవేందర్, రేనుకుంట్ల శేఖర్, కంపేట సంతోష్, హనుమంత్,బలబత్తుల వర్ధన్,సాగర్, గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు..

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణంకు భక్తులు సహకరించాలి...

★ కొండాపూర్ లో 50లక్షల రూపాయలతో ఎల్లమ్మ టెంపుల్ నిర్మాణం..

★ 80శాతం పనులు పూర్తి..



**చిగురుమామిడి జనవరి 15(ప్రజా జ్యోతి )** :కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి భక్తులు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్క రాజు గౌడ్ కోరారు.బుధవారం రాజు గౌడ్ కొండాపూర్ గ్రామంలో మాట్లాడుతూ మొక్కిన ముక్కులు వెంటనే తీర్చే అమ్మవారిగా పేరుగాంచిన కొండాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దాదాపు 50లక్షల రూపాయలతో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆలయాన్ని పునర్నిర్మిస్తున్నట్లు చెప్పారు.ఆలయ నిర్మాణం పనులు దాదాపు 80శాతం వరకు పూర్తయినట్లు రాజు పేర్కొన్నారు. ఎల్లమ్మ తల్లి భక్తులు ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం అయి విరాళాలు అందజేయాలని కోరారు.ఆలయ నిర్మాణానికి ఇప్పటివరకు విరాళాలు అందజేసిన వారికి అమ్మవారి కృపకటాక్షం ఎల్లప్పుడూ వారి కుటుంబ సభ్యుల పైన ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ నిర్మాణ పనులు 20శాతం పూర్తి కావాల్సి ఉందని, దాతలు ముందుకొచ్చి విరాళాలు అందజేస్తే యుద్ధ ప్రాతిపదికన ఆలయాన్ని పూర్తి చేసి జాతర నిర్వహిస్తామని రాజు చెప్పారు.



## వీరభద్ర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి

★ ప్రజలంతా బాగుండాలని ప్రత్యేక పూజలు..



**చిగురుమామిడి జనవరి 15(ప్రజాజ్యోతి )** :కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నవాబుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి కొత్తకొండ శ్రీ భద్రకాళి సామెత వీరభద్ర స్వామిని బుధవారం దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి కొత్తకొండ వీరభద్ర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని శ్రీనివాసరెడ్డి తెలిపారు.స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండి పంటలు బాగా పండాలని వారు కోరారు. కొత్తకొండ జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చినట్లు వివరించారు.

## పండగ సందర్భంగా ప్రత్యేక పూజలు



**చొప్పదండి, జనవరి 15 ( ప్రజాజ్యోతి ):** చొప్పదండి వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లోసంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య మహిళలు పాల్గొని కలియుగ వైకుంఠం నోము, నిమ్మల గౌరమ్మ నోము తదితర పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో మకర విళుక్కు సందర్బంగా పడిపూజ,జ్యోతి దర్శనం



**జగిత్యాల, జనవరి 15, (ప్రజాజ్యోతి ).**

జగిత్యాల పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో మకర సంక్రాంతి మకరజ్యోతి సందర్భంగా ఆలయంలో ఆలయ ట్రస్ట్, అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో కేరళలోని అయ్యప్ప ఆలయం లో జరిగిన మకరజ్యోతి దర్శనం 6గం 45ని''' జరిగిన జ్యోతి దర్శన అనంతరం స్థానిక ఆలయంలో స్వామివారికి అయ్యప్పస్వాము లచే పద్దెనిమిది మెట్ల పూజ నిర్వహించారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చారు తదుపరి భక్తులకు అల్పాహారంను అంద చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీబండపెల్లి లక్ష్మీపతి శర్మ త్రీపాటి ఆలయ ట్రస్ట్ సభ్యులు ,భక్తులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు సంఘీభావం తెలిపిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ



**జగిత్యాల టౌన్, జనవరి 15, (ప్రజా జ్యోతి )**

జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పై గత ఆదివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ లో చేసిన అనుచిత వ్యాఖ్యలు మరియు అనుచిత ప్రవర్తన ఘటనపట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఖండించింది. ఈ సందర్భంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో అసోసియేషన్ జగిత్యాల శాఖ కార్యవర్గ సభ్యులు, వైద్యబృందం దరూర్ క్యాంపులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి సంఘీభావం తెలిపారు. ప్రజలు మెచ్చుకునే నాయకుడు, వైద్యుడు డా. సంజయ్ కుమార్ పట్ల తోటి శాసనసభ్యుడు ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యంలో సరి అయ్యింది కాదన్నారు. ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. డాక్టర్ జి హేమంత్, డాక్టర్ ఎ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ శశికాంత్ రెడ్డి, డాక్టర్ జి శ్రీలత, డాక్టర్ రజిత, డాక్టర్ సుధీర్ కోటగిరి, డాక్టర్ ఉదయ్ గౌడ్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నవీన్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ చింతా రమేష్, డాక్టర్ రాంబాబు తదితరులు ఉన్నారు

## ఎస్సీ ఎస్టీ బీసీ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల్ టౌన్, జనవరి 15, ప్రజా జ్యోతి.**

జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎస్సీ ఎస్టీ బీసీ సాధారణ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి వివిధ తరగతులలో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.

ఈ కార్యక్రమంలో ఎస్సీ గురుకుల ప్రిన్సిపాల్ సునీత, నాయకులు మనోహర్ రెడ్డి ,రాజేందర్ రెడ్డి,,దుమల రాజ్ కుమార్ ,సొల్లుసురేందర్ ,శేఖర్ గౌడ్,రమణ రావు,గుమ్ముల అంజయ్య,కుడుకల లక్ష్మణ్,జుంబర్తి శంకర్,పుల్ల మల్లయ్య ,కొల గానీసత్యం,రవి,వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లోగిల్లలో రంగ వల్లులు





**జగిత్యాల, జనవరి 15, (ప్రజాజ్యోతి )**

జగిత్యాల పట్టణం లో పలు వీధులలో సంక్రాంతి పండగను ఉస్తాహం గా జరుపుకున్నారు. ముంగిట రంగవల్లులు.. ఘుమఘుమల పిండివంటలు హరిదాసుల కీర్తనలు.. నింగిని తాకే పతంగులు పల్లె అందాల ప్రతిబింబంగా పలకరించ వచ్చె సంక్రాంతిని జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు సంక్రాంతి పండుగ సందర్భంగా ఆడ పడచులు ఉదయాన్నే వారి వారి ముంగిట్లో రంగు రంగులతో ముగ్గులు వేసి సంక్రాంతి ని వేడుకగా జరుపుకున్నారు.





## మెట్ పల్లి లో ఏసీబీ దాడులు..

### ప్రభుత్వ కార్యాలయాలలో లంచగొండితనం ఇప్పటికీ సర్వసాధారణంగా ఉంది !!



**మెట్ పల్లి, జనవరి 15, ప్రజా జ్యోతి:**

పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ దాడులు నిర్వహించారు. లంచం తీసుకుంటుండగా సబ్ రిజిస్టర్ అసిఫుద్దిన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. లంచం తీసుకోవడం ఒక తీవ్ర మైన నేరం, దీనికి కఠిన శిక్ష ఉంటుంది అనే భావనతో మెట్ పల్లి పట్టణంలోని సుంకె విష్ణు సంబంధించిన సాయిరాం కాలనీలోని భూమిని మార్ట్ కేజీ చేయ డానికి సబ్ రిజిస్టర్ అసిఫుద్దిన్ 10000 లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొదటి విడతగా 5000 రూపాయలు లంచం తీసుకుంటుండగా సబ్ రిజిస్టర్ అధికారిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ సబ్ రిజిస్టర్ తో పాటు బానోత్ రవికుమార్ ( ఔట్సోర్సింగ్ )ను, అసిస్టెంట్ డాక్యుమెంట్ రైటర్ ఆర్మూర్ రవిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఏసీబీ అధికారులు తెలిపినారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గా ఎన్నికైన సుద్దు అమృత సురేందర్ కు ఘన సన్మానం



**మల్లాపూర్ డిసెంబర్ 15, ప్రజాజ్యోతి:**

మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామానికి చెందిన సుద్దు అమృత-సురేందర్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్ మున్నునుకాపు సంఘ నాయకులతో కలిసి బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ సుద్దు అమృత-సురేందర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులకు ఎదగాలని అశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నునుకాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్, రైతు విబాగం జిల్లా అధ్యక్షుడు ఎలిశెట్టి గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి దెశెట్టి రాజరెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు నత్తి రాము,ఎదులపురం రమేష్ పాల్గొన్నారు.

## వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, జనవరి 15, (ప్రజా జ్యోతి )**

జగిత్యాల జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం పిఈటిపి -టీఎస్ జిల్లా శాఖ వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో పిఈటిపి జిల్లా అధ్యక్షులు పడాల విశ్వ ప్రసాద్,ప్రధాన కార్యదర్శి అశోక్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





**ఇళ్ళ ముందర రంగురంగుల రంగవల్లులు**

**ఇళ్లలో బంధువుల సందడి**

**గాలి పాట ఎగురవేయడం చిన్నారుల ఆటలు**

# ఘనంగా మకర సంక్రాంతి వేడుకలు



*జగిత్యాల బ్యూరో, జనవరి 15, (ప్రజాజ్యోతి )*

మకర సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని పిండివంటలతో పాటు ఇల్ల ముందర రంగురంగుల ముగ్గులు వేసి చిన్నారులు గాలిపటాలతో ఉత్సాహంగా ఆటలు పాటలతో సంబరాలు నిర్వహించుకున్నారు

మకర సంక్రాంతి
పెద్ద పండగ
ఇల్లంతా అలికి ముగ్గులెట్టుకునే పండగ
రైతుల లోగిళ్లు ఆనందంగా ఉండీ
దాన్యం ఇంటికి వచ్చే
కొత్త లాగు చొక్కా కుట్టించుకొనే పండగ ఇదే
దర్జీ లకు చేతినిండా పని ఇచ్చే పండగ ఇదే
హరిదాసులు వచ్చే నెల ఇదే
అరిసెలు వండుకునే నెల ఇదే
చలి మంటలు వేసుకొనే నెల ఇదే
సెలవులకి ఊర్లు తిరిగే నెల ఇదే
కొత్త సినిమాలు వచ్చే పండగ ఇదే
కోడి పందాలు వేసుకునే పండగ ఇదే
రంగవల్లులు రథం ముగ్గులు వేసుకునే పండగ ఇదే
ఆవు పేడతో గొబ్బెమ్మ పెట్టి దానికి ముద్ద బంతి పూలు, కూరగాయలతో అలంకరించే నెల ఇదే
జూదం ఎక్కువ ఆడేది ఈ పండక్కే
అరిసెలు జాడీ లో పెట్టి అటక మీద దాసుకొనే రోజులు ఇవే
పిల్లలకు అంట కత్తెర వేసిన నాయిబ్రాహ్మణులకు అర బస్తా వడ్లు రైతులు ఇచ్చేది ఈ పండక్కే
ఇంటి బట్టలు ఉతికే రజకులకు బస్తా వడ్లు, పిండి వంటలు ఇచ్చేది ఈ పండక్కే
పిల్లలకి బోగిపళ్ళు పొసే నెలే ఇది
ఇవన్నీ ఒకప్పటి పల్లెటూరు పిల్లలు అనుభవించిన మరుపు రాని మధుర జ్ఞాపకాలు

సంక్రాంతి పండుగ అందరికీ ఆనందాన్ని ఉత్సాహాన్ని అందించింది ఒకపక్క అప్పాలు, అరిసెలు గారెలు బూరెలు సకినాలు మరోపక్క ఆనందాల కేరింతలు రంగవల్లులు ముగ్గులు భోగి మంటలు కోళ్ల పందాలు పతంగుల పోటీలు భక్తి తత్వాలు గుళ్ళు దర్శనాలు ఇవన్నీ మామూలు జీవితాన్ని మరిపింపజేసి ఆనంద డోలికల్లో నింపుతాయి. మనము ఈ సంతోషంలో పండగ జరుపుకున్నా కానీ ఈ పండగల్లోనే పరమార్థం ఒక సారి మనం తొంగి చూస్తే పండుగలు అన్నిట్లో కూడా మన జీవన విధానం జీవిత గమ్యం చూపెడుతూనే ఉంటాయి ఇందులో ప్రధానమైనది సంక్రాంతి పండుగలోనే బొమ్మల కొలువు విధానం నగర జీవితాన్ని అలవాటు పడిన మనం పాశ్చాత్య విధానానికి బానిస అవుతున్న దశలో ఒక్కసారి వెను తిరిగి చూసుకుంటే ఈ పండుగలలోని ఆంతర్యం మనకి అర్థమవుతుంది సంక్రాంతి పండుగ భోగి రోజున తలంటు స్నానాలు కొత్త బట్టలు వేసుకొని మకర సంక్రాంతి రోజున బొమ్మలకొలువు ఏర్పాటు చేసి పేరంటాలని పిలిచి వారికి వాయనం ఇస్తారు పిల్లలకి భోగి పళ్ళు పోసి మన ఆనందాన్ని తీర్చుకుంటారు . అయితే ...ఈ బొమ్మల కొలువు లోనే సర్వం మన జీవితం కళ్ళ ముందు కనిపిస్తుంది ఈ ప్రత్యక్ష జీవన దర్శనాన్ని సంక్రాంతి నాడు కళ్ళకు కట్టినట్లు మన జీవితం ఒకసారి త్రీడీ ఎఫెక్ట్లో కనిపిస్తుంది సంక్రాంతికి ఏర్పాటుచేసిన బొమ్మల కొలువు చూస్తాం దానితోపాటు ఈ కొలువులోని ఆంతర్యాన్ని తెలుసుకుంటారు కొలువు అంటే కేవలం బొమ్మల కొలువే కాదు బంధువుల కలయిక అక్క చెల్లెల్లు బావలు అన్నదమ్ములు తోటి కోడలు వదిన మరదలు ఈ సమాజం చానాకాలం తర్వాత చూడగలుగుతారు ఆత్మీయుల పలకరింపు అనుభూతుల చిలకరింపు పెద్దల దీవెనలు బంధుమిత్రుల సమాగమం ఆ ఆ ఇండల్లో చూస్తారు పండగలకు వారి వారి కుటుంబాలు కలవాలని ఉద్దేశం ఈ పండగలు చాలా కాలంగా మనం మరిచిపోయిన ఊరు జీవన విధానం ఊరు బ్రతుకులు మనకి అక్కడ బొమ్మల రూపంగా కనపడుతుంది .గ్రామాల్లో మనకుండే మంచినీటి బావులు చెరువులు ఆచారాలు అలవాట్లు కష్టజీవుల పని రీతులు అంగళ్లు, బల్వచ్చని పైర్లు వెచ్చని పలకరింపులు ఊరిముచ్చట్లు పెళ్లిళ్లు పేరంటాళ్ళు పిల్లల ఆటలు పెద్దల పనితీరులు ఆ బొమ్మలతో ఏర్పాట్లు కొలువు తీరింది మనం మరిచిపోయిన రోకటి పోట్లు ,ఇసుర్రాళ్ళు, ఆడపిల్లలకి ఒడినింపడం అంటే సూడిదలు చేయడం తల్లిదండ్రుల బాధ్యతలు, ఆడపిల్లలపై అనురాగ ఆప్యాయతలు, రక రకాల బొమ్మలతో ఆ ప్రాంతం మనకి మనం మరిచిన గ్రామాలు కనపడుతాయి ఇవన్నీ చూస్తుంటే ఒక్కసారి ఒళ్ళు జలదరిస్తుంది ఎక్కడికి పోతున్నాం మనం ఈ జీవన వేగంలో , సంపాదన యాగంలో. ఏం మర్చిపోయాం మనం మూలాలను మరిచి ఆధునిక మత్తులో ఉన్న మనకి చిన్ననాటి మన గుర్తులు అలనాటి ఆనందాలు అలనాటి అమృతకాలం మనకి ఈ బొమ్మల కొలువులోని ప్రధాన భాగంలో కనిపిస్థాయి. ఇక మరో పక్కకు చూస్తే మనకి జ్ఞానాన్ని ప్రసాదించేటువంటి దీప జ్యోతుల కాంతులతో మొదలైంది మరొక అమృతమయమైన దృశ్యకావ్యం. మనిషికి వెలుగు ఎంత అవసరమో కనిపించే దేవుడు సూర్యుని కిరణాలు ప్రకృతికి మానవుడికి ఎంత అవసరమో తెలిపే దీపం వెలుగుల్లో మనకి ప్రారంభమైంది మరొక బొమ్మల కొలువులు. బొమ్మల కొలువుని మన జీవన విధానానికి జీవన లక్ష్యానికి జీవన గమ్యానికి గుర్తుగా మన పెద్దలు ఏర్పాటు చేశారు. పండుగ అంటే కేవలం ఆనందోత్సవాలే కాదు జీవన లక్ష్యం కూడా ఉంటుంది అని ఏర్పాటు చేసిన ఈ బొమ్మల కొలువు వైనం మనం కళ్ళతో చూడదగ్గరది. ధ్యాన జ్యోతులతో అంధకారం నుంచి అజ్ఞానంకి మార్గం చూపిస్తున్న వైనంలో ఉంటుంది మనం మొదలు పెడితే ఈ బొమ్మల కొలువుని ఐదు భాగాలుగా తొమ్మిది భాగాలుగా 13 మెట్లుగా ఏర్పాటు చేస్తారు మొదటగా దీప జ్యోతుల కాంతులతో మనం ఆ బొమ్మలను ప్రకాశింపజేసారు. తొలిమెట్టుగా మానవ జీవితంలోని బాల్యం గుర్తుచెపుతుంది చిన్న కృష్ణుడు బొమ్మలతో చిన్నారుల బొమ్మలతో మన జీవనం ఏ విధంగా మొదలైంది, అజ్ఞానాంధకారంలో మనం ఆడిన ఆటలు పసితనంలో మనం చేసే అల్లర్లు పెద్దలకి ముద్దొచ్చే మాటలు దీంతో మన జీవితం ప్రారంభమైందని తొలిమెట్టు చెబుతోంది. రెండవ మెట్టులోని జీవితం ప్రారంభమవుతూ సంసార కోలాటాలు బాధ్యతల ఆటలు ఐరావతాన్ని ఎక్కి కోర్కెలు అలసి సొలసిన వారికి భక్తి మార్గాలు అంటూ బాధ్యతల బరువుతో కష్టనష్టాలు తీర్చమని భగవంతున్ని కోరుతున్నట్టుగా ఉంటుంది ఇక మూడవ అంతస్తుకు వెళితే బాధ్యతలన్నీ ముగించుకొని భక్తి పరమార్థాలతో భగవత్ సన్నిధిలో మనం గడపాలని నిత్యం భక్తి మార్గాన్ని వెతుక్కుంటూ మనం పునీతులు కావాలి అని బొమ్మల కొలువు చెపుతుంది అక్కడ ఉన్నది జీవితమంతా నవ్వుల మయం కాదు, నగవులు నిజమని నమ్మేవా అన్నట్టుగా ఉండే చైనా బుద్ధుని విగ్రహం మనని నాలుగవ మెట్టు కి చేరుస్తుంది నాలుగవ మెట్టులో ఆధ్యాత్మిక పరవశ్యం మనల్ని మురిపిస్తుంది సంసార జీవన నౌక లో మనం పయనిస్తూ జీవిత పరమార్థ లక్ష్యాన్ని మనం ఉయ్యాల బొమ్మలు చూస్తాం ఈ జీవితం ఇక్కడ ప్రారంభమవుతుందో అక్కడ ముగిస్తుందని ఉయ్యాల ఊగిసలాటలో ఆలరచించలమైన ఆత్మలందునీ అలవాటు చేసినే ఉయ్యాల. మనం మన లక్ష్యాన్ని జీవితాన్ని మరిచిపోవద్దని ముద్ర మనకి కనిపిస్తుంది ఉయ్యాల ఊగి ఊగి తిరిగి తన యదాస్థానంలో ఆగినట్టుగా మనం జీవితంలో అనేక లక్ష్యాలు అనేక ఆటలు అనేక బాధ్యతలు స్వీకరించి తుదకు ఒకచోట నిలుస్తాము ఒకచోట నిలవాలి అన్న విధానంగా ఉన్నది. భక్తి మార్గాలని భక్తి తత్వాన్ని పరతత్వాన్ని మనం అంతా స్వీకరించి బొమ్మల కొలువులో పై పై మేట్టుకు మనం వెళుతుంటే కలియుగ దైవం తిరు వేంకట ప్రభువు నన్ను ఆశ్రయించు నా పాదాలను ఆశ్రయించు నీకు భక్తి ముక్తి మార్గాలు లభిస్తాయి అని చెప్పిన్నట్టుగా ఉంటుంది, దానికి తోడుగా శ్రీకృష్ణ భగవానుడు విగ్రహం భగవంతుడే మానవ జీవన అంతిమ లక్ష్యం భగవద్గీతలో నేను చెప్పింది అదే ఉత్తరాయణం కూడా ఈరోజు నుంచే అని చెప్పుతున్నట్లుగా గోవిందుని రుక్మిణి బొమ్మ చెపుతుంది. ఉత్తరాయణం కాలం ప్రారంభం శుభమైన కాలం అందుకే ఈ సృష్టికి మూలం ఈ లోకాలన్నిటికీ మూలమైన ఆదిపరాశక్తి బాల త్రిపుర సుందరిని అర్చించుకోండి తద్వారా ఆమెని దరిచేరుచుకోవచ్చు, చేరుకోవచ్చు ఆ అమ్మవారి ఆశీస్సులు పొందండి ముగ్గురమ్మల మూలపుటమ్మ త్రిమూర్తులకు మూలాధారమైన ఆదిపరాశక్తిని ఆశ్రయించు అదే జీవన్ముక్తికి మార్గం అంటూ ఈ ఐదు వరసల జీవన సమాహారం మనకు అందిస్తుంది ఈ బొమ్మల కొలువు. సుమధురమైన ఈ భక్తి మార్గాలని మేమంతా పరితపిస్తుంటే మరో ప్రక్క మధురమోహన శ్రావ్య రవణులు మాతృమూర్తులు కనిపిస్తారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఆనాటి కొలువు దేవతలందరికీ మంగళ హారతులు ఇచ్చి కొలువులను ముగింపు పలుకుతారు పేరంటాళ్లు. ఒకపక్క అలనాటి జీవనస్వరూపం భక్తి వైరాగ్యాల మార్గం గమనిస్తూనే సరదాలు మాటలు పేరంటాల హడావుడితో కుటుంభం లోని దంపతుల బంధువుల ఆత్మీయ సంభాషణలు స్వరం ..... సర్వం మనసుల్లో నింపుకొని ఒక మధురమైన బొమ్మల కొలువు తెలుపుతుంది ఆ మధురానుభూతిని మరల మరల తలుచుకుంటూ జీవన్ముక్తికి ఏకైక మార్గం సన్మార్గమే అని, సత్సంగ్ వల్ల సంప్రదాయాలు విలువలు మెరుగుపడతాయి జీవితంలో అనేక వ్యక్తులు తారసపడటం వల్ల మనని మనం సంస్కరించుకుంటామన్న ఈ సంక్రాంతి తెలిపే విశేషత ముంగిట రంగవల్లులు..ఘుమఘుమల పిండివంటలు హరిదాసుల కీర్తనలు.. నింగిని తాకే పతంగులు పల్లె అందాల ప్రతిబింబంగా పలకరించ వచ్చేదే ఈ సంక్రాంతి పండగ గొప్పతనం ఇవి అన్ని ఒక్కేత్తు అయితే కనుమ పండుగకు కూడా ఒక విశేషం ఉంది కనుమ రోజు ప్రయాణం చేయకూడదు అంటారు... దాని వెనుక జీవకారుణ్యం తప్ప ఎటువంటి మూఢత్వం లేదు.. మన ధర్మం లోని ప్రతి ఆచారం, సాంప్రదాయం వెనుక శాస్త్రీయత, పర్యావరణ పరిరక్షణ, జీవకారుణ్యం ఇమిడి ఉంటాయి... వ్యవసాయ ఆధారితమైన మన దేశంలో వ్యవసాయం లో ప్రధాన పాత్ర వహించే పశువులను కృతజ్ఞతాపూర్వకంగా సంక్రాంతి తరువాతి రోజు కనుమ పేరుతో పూజించి గౌరవిస్తారు... ఆరోజుల్లో ప్రధాన ప్రయాణ సాధనాలు, ఎడ్ల బండ్లు, గుఱ్ఱం బండ్లు కావడం వలన, ఆ రోజు వాటికి విశ్రాంతి ఇవ్వాలని కనుమ నాడు ప్రయాణం చేయ కూడదన్నారు....

